# సింగిల్ పేజీ కథలు

## మేడమ్

ఆరో కో-ఎడ్యుకేషన్ డిగ్రీ కాలేజ్. స్టూడెం స్లో
ఎక్కువశాతం సినిమాలకూ, షికార్లకూ పోతూ బడ్డ
అమ్మాయిలందర్నీ ఏడిపించేవాళ్ళే. లెక్చరర్లయి క్లాస్‌కె
ళ్లాలంటేనే గజగజ వణికిపోతూంటారు. ఇది ర కేన్‌గా
జరిగేదే.

ఇదిలా ఉండగా స్టూడెంట్స్‌కి ఎంజాయ్ ంట్,
లెక్చరర్లందరికీ, ప్రిన్సిపాల్‌తో సహా ప్రాబ్లెమ్స్‌నీ చ్చిపె
ట్టేసే ఘడియలు రానేవచ్చాయ్. కారణం లె రర్‌గా
కొత్తగా అపాయింట్ అయిన మేడమ్ సూర్యకళ ాయి
నింగ్ రిపోర్ట్ ఇవ్వడానికి మరోగంటలో రానుండ

లేడీ అని కూడా చూడకుండా కుర్రకారం అస
భ్యకరమైన పదజాలంతో అందరమ్మాయిల్నీ ఏ
పిస్తున్నట్లే సూర్యకళని కూడా ఆటపట్టించ
గారు. రోజులిలా గడిచిపోతున్నాయ్. అవన్నీ ప
నట్లు తనపనేదో తాను చేసుకుపోతోందామె.

''చూడండి మేడమ్! ఈ కాలేజ్
స్టూడెంట్స్ బిహేవియర్ ఎలాంటిదో చూస్తున
రుగా! మీరేం పట్టించుకోకండి'' సీనియర్ లె
రర్ సోమయాజులు తనవంతు బాధ్యత
చెప్పాడు.

''కనీసం మీకు తోడుగా మరో మేడ
అయినా లేరు ఈ కాలేజ్‌లో. ఆ బడుద్ధాయి
మన బోధలన్నీ చెవినబడితేగా! బంగారంలాం
భవిష్యత్‌ను చేజేతులా నాశనం చేసుకుంట
న్నారు. ఆ తర్వాత అడుక్కుతింటారు వెధవలు
కోపంగా, కసిగా, శపించినట్లుగా అన్నారు తెలు
లెక్చరర్ లక్ష్మణాచార్యులు.

''అడుక్కుంటే మాత్రం వీళ్ల ముఖం చూ
ముష్టి వేయాలని ఎవరికైనా అన్పిస్తుందా?'' వం
పాడారు లెక్చరర్ బాలగంగాధర్.

''పాపం మేడమ్ ఎక్కడో రాజమండ్రి నుం
వచ్చారు. ఇంక మొదలయ్యాయి కష్టాలు'' బాధ
డ్డాడు అటెండర్ శ్రీను.

''చూడండి మేడమ్! వాళ్ళు కుర్రకార
ఎంతకైనా తెగిస్తారు. వాళ్లకి భవిష్యత్ గురించి
ఆలోచనేలేదు. మేమంతా ఇన్నాళ్ళూ శతవిధాలు
చెప్పిచూశాం. మా ప్రయత్నాలన్నీ లం
అయ్యాయి. దినదినగండం దీర్ఘాయుష్షు అన్న ంది
మన పని. రోజురోజుకీ వీళ్ళ ఆగడాలు మరీ మి మీరి
పోతున్నాయి. ఎలాగో ఏంటో?'' అంటూ త ట్టు
క్కూర్చున్నారు ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ.

''డోంట్‌వర్రీ! పరిస్థితులన్నీ చక్కబడత ు''
అంటూ పెదాలపై విరిసిన చిరునవ్వుతో సు ్యకళ

అక్కడ్నుంచి వెళ్లిపోయారు..

స్టూడెంట్స్ అంతా రెచ్చగొట్టడంతో..

''మేడమ్! నేనెలా ఉన్నానో చెప్పండి'' చనువుగా, ధైర్యంగా అడిగేశాడు రాకేష్.

''నీకేం? బాగానే ఉన్నావు'' చెప్పింది మేడమ్.


''నిజంగా బావున్నానా?'' రెట్టించాడు రాకేష్.

''నీకేమయ్యా! నిక్షేపంలా ఉన్నావు. అందం, చదువూ రెండూ వున్నాయి నీలో'' ప్రోత్సహిస్తున్నట్లుగా అంది మేడమ్.

''మరింకేం? ఐ లవ్ యూ అని చెప్పండి'' నిలదీశాడు రాకేష్.

''ఐ లవ్ యూ అని చెప్పాల్సిందే'' అంటూ తుంటరి గ్యాంగ్ అంతా పట్టుబట్టారు. మేడమ్ సూర్యకళ మాత్రం ఏ మాత్రం కంగారుపడకుండా

''బట్ వన్ కండిషన్'' అంది సీరియస్‌గా.



కాసేపక్కడ నిశ్శబ్దం ఆవరించింది.

''చెప్పండి ఆ కండిషనేంటో?'' అడిగాడు రాకేష్.

''ఎవరైతే రాత్రింబవళ్ళు కష్టపడి చదివి మంచిమార్కులు సాధిస్తారో అలాంటివాళ్లకు నేను ముద్దిస్తూ మరీ ఐ లవ్ యూ చెప్తాను'' స్టూడెంట్స్ అందరి ముందూ చెప్పింది మేడమ్.

ఈ విషయం తెలిసి లెక్చరర్లంతా ముక్కున వేలేసుకున్నారు.

★ ★ ★

రాత్రింబవళ్ళు కష్టపడి చదవడం వల్ల వాళ్లందరికీ మంచిమార్కులు రావడమే కాదు. వాళ్ల ప్రవర్తనలో కూడా రావలసినంత మార్పు వచ్చేసింది.

స్టూడెంట్స్ అంతా ఒక్కొక్కరూ రావడం, సారీ చెప్పి ఆమెకి పాదాభివందనం చేయడంతో మేడమ్ కళ్ళు చెమ్మగిల్లాయి.

స్టూడెంట్స్ అందర్నీ పేరుపేరునా పిలిచి-

''ఐ లవ్ యూ మైడియర్ స్టూడెంట్'' అంటూ నొసటిపై ముద్దిస్తూ ''బెస్టాఫ్ లక్'' అని చెప్పడంతో వాళ్లంతా కృతజ్ఞతా పూర్వకంగా తలదించుకున్నారు. ఆరోజునించీ స్టాఫంతా ధైర్యంగానూ, గర్వంగానూ తలెత్తుకు తిరగసాగారు మేడమ్ సూర్యకళని ఎంతగానో అభినందిస్తూ.

**-కొడుకుల సూర్యసుబ్రహ్మణ్యం**

(జగిత్యాల)

## తర్వాతేమిటి?

ఆరోజు లేస్తూనే విన్నాను మా వెనకింట్లో ఉంటున్న ముసలాయన రాత్రి పోయినట్లు. ఓ సారి 'అరె పాపం!' అనుకుని నా దినచర్యలో పడిపోయాను. ఆ రోజు ఆదివారం కావడంతో తీరుబడిగా కాఫీ, టిఫిన్లు కానిచ్చి పేపరు చూస్తూ పదకొండు గంటల వరకూ గడిపాను. ఇంతలో శ్రీమతి వచ్చింది భోజనానికి రమ్మంటూ. వంటింట్లోకి వెళ్తుంటే వెనకింటి పెరడు స్పష్టంగా కనబడుతోంది. కొత్త మనుషులు ఆడా, మగా, చాలామంది కన్పిస్తున్నారు. అయితే ఎవరూ ఏడుస్తున్నట్లుగానీ, విచారంగా గానీ కనిపించ లేదు.

''ఏమిటోయ్ వెనకింటి రామయ్య గారు పోయారన్నావు. మరి ఎక్కడా ఎవరూ ఏడుస్తున్నట్లే లేదు. దగ్గర బంధువులింకా రాలేదా ఏం'' అని శ్రీమతినడిగాను.

''ఆఁ ఎనభై ఏళ్ళ ముసలాయన పోతే ఎవరు ఏడుస్తారు? పోయిందే చాలనుకుంటారు. చాకిరీ తప్పిందని. దగ్గరివాళ్ళు రాకేం? నలుగురు కొడుకులు, కోడళ్ళు పిల్లల్తో సహా వచ్చారు. ఆడపిల్లలే దూరంగా ఉన్నారట. గంటలో గడియకో దిగుతారువాళ్ళు. ఏడిస్తే వాళ్ళే ఏడవాలిక'' అంటూ నిట్టూర్చింది శ్రీమతి.

శ్రీమతి మాటలు వింటుంటే గుండెలో ఏదో గుచ్చుకున్నట్లుగా అయింది. అంటే వయసు పై బడినంత మాత్రాన తండ్రి మీద కొడుకులకు ప్రేమ ఉండదా? నాలుగేళ్ళ క్రితం నాన్నగారు పోయినప్పుడు నేను దుఃఖం పట్టలేకపోయానే! అన్యమనస్కంగా భోజనం ముగించి గదిలోకి వెళ్లి పడుకున్నాను. శ్రీమతి మాటలే నా చెవుల్లో రింగుమంటూ నన్ను పిచ్చివాణ్ణి చేస్తున్నాయి. ఇంతలో గొల్లున ఏడుపులు విన్పించి చివాలున లేచి బయటికి వచ్చాను. వెనకింటి

నుంచే ఆ ఏడుపులివి అర్థమైంది.

నా మొకే వస్తావ అమ్మ, శ్రీమతి అ కుంటు న్నారు ''ఆయన కూతుళ్ళు వచ్చినట్లున్నారు ంతైనా మగపిల్లలకి ఆపేక్షలు తక్కువ. ఆడపిల్లలకి ( ప్రేమ వాళ్ళకే ఉండదు'' అని.

నాకిదే అర్థం కాలేదు. ఏం? ఎందు డదు? తండ్రి అవ్వాక అందరికీ తండ్రే కదా! ఒక వ చచ్చి పోతే ఆతని బంధువులు అందరూ ఒకేలా బా ఏడరా? తీవ్రంగా ఆలోచిస్తున్న నా మనసులోకి చిత్ర న అను మానం ప్రవేశించింది. ఇన్ని కబుర్లు తున్న శ్రీమతి, అమ్మ రేపు నేను చనిపోతే ఏడుస్ ? ఏడ వరా?. వాళ్ళు ఆడవాళ్ళు కాబట్టి ఏడుస్తా కొడు కులు ఏడవరా? తమ్ముడు? ఎలా తెలుస్తుందీ విషయం నాకు? చచ్చిపోయాక నా కోసం ఎవరెవరు ఏడ్చారనేది తెలుసుకోవడం ఎలా? రామ య్యగారి తల్లి, భార్య లేరు. వాళ్ళు ఉండి ఉంటే వాళ్ల దుఃఖాన్ని బట్టి, అది చూసి మా వాళ్ళు చేసే కామెంట్స్‌ని బట్టి ఏమన్నా తెలిసేదేమో? ఇప్పుడా అవకాశం లేదు. నాకు అరవై ఏళ్ళు వచ్చాక నేను నాన్న కోసం ఏడ్చినట్టు నా కొడుకు నా కోసం ఏడుస్తాడా? అదే ఎనభై ఏళ్ళు వచ్చాక నేను పోతే వాడికి దుఃఖం ఉండదా? ఎలా ఎప్పుడో అరవై ఏళ్లకీ, ఎనభై ఏళ్ళకీ కాదు...ఇప్పుడే నేను పోతే నాకోసం ఎవరు ఏడు స్తారు అనేది తెలుసుకోవాలనే ఆలోచన ఎక్కువైంది నాలో.

వారం రోజులు రాత్రింబవళ్ళు ఈ విష సే ఆలో చిస్తూ గడిపాను. ఓ రోజు బజార్లో ఓ కో ర కని పించాడు. నన్ను చూస్తూనే ''కొంతదే ఆన! తాయెత్తు కట్టనా? వేరు ఇవ్వనా?'' అంట వెంటప డ్డాడు. తాయెత్తు, వేరు అన్నమాటలు వి నే నాకీ ఆలోచన వచ్చింది. వాడిపోయిన నా ముఖం కి ఒక్క సారి ఉత్సాహం వచ్చినట్లయింది. కోయ చేయి పట్టుకుని సమీపంలోని పార్కు దగ్గరికి తీసు వెళ్లాను. జనానికి దూరంగా కూర్చుని అడిగాను.

''ఏయే రకాలు వేర్లున్నాయి నీ దగ్గర?''

''కుప్తో కుప్పు. కొండదేవర దయ. నా ర చాలా రకాల ఏర్లున్నాయి. నీకేంగావాలో చెప్పు'' టూ నా కుడిచెయ్యి అందుకున్నాడు.

నాన్నడం ఎందుకని ''నీవు వేరే ఇస్తావో, పసరు ఇస్తావో తెలియదు. నీవడిగినంత డబ్బు ఇ ు. అది తీసుకున్న అరగంటలో ఒళ్ళు చల్లబడి, కళ్ళు మూతలు పడి, చూసేవారికి నేను చచ్చిపోయినట్లు క కలిగిం చాలి. ఒకటి రెండు గంటల్లో మళ్లీ మామూ గా లేచి కూర్చోవాలి. కానీ ఆ రెండు గంటలూ నా చుట్టూ జరి గేదంతా నాకు తెలుస్తూనే ఉండాలి'' అని చెప్పాను.

నేను చెప్పిందంతా విని కోయదొర నవ్వాడు. ''నేనిచ్చే ఏరు అరగదీసి బువ్వ తినంగానే రెండు చెంచాలు తేనెలో కలిపి తీసుకో. రెండు మూడుగం టల్లో అంతా మామూలై పోతుంది'' అన్నాడు నాకో వేరు ఇచ్చి.


అడిగినంతా ఇచ్చి అతన్ని సాగనంపి వేరు భద్రంగా జేబులో దాచుకుని ఇంటి ముఖం పట్టాను. నా ఆఫీసు ఫైల్లుండే అల్మారాలో వేరుని జాగ్రత్తగా దాచాను. మర్నాడు శనివారం. కాబట్టి కుదరదు. ఆదివారం అయితే భోజనాలయ్యాక ఈ ట్రయల్ వెయ్యడానికి అన్ని విధాలుగా బావుంటుందనిపించింది.

ఆదివారం మధ్యాహ్నం అక్కయ్య వాళ్లని, తమ్ముడు ఫ్యామిలీని ఇంటికి భోజనానికి పిలిచాను. ఎప్పుడు తెల్లవారుతుందా, ఎప్పుడెప్పుడు నా వాళ్ళు ఎవ రెవరు, నన్ను ఎలా, ఎంతగా ప్రేమిస్తున్నదీ తెలుసుకుం టానా అని ఒకటే తొందర.

ఎలాగైతే తెల్లారింది. ఆదివారం వచ్చేసింది. పదిగం టలకు అక్కా, బావ, పిల్లలు ఒక ఆటోలో, తమ్ముడు, మరదలు మరో ఆటోలో వచ్చి దిగారు. మరోసారి మాకందరికీ కాఫీలు ఇచ్చి ఆడవాళ్లంతా వంటగదిలో చేరారు. రోజూ ఉదయమే తేనె తీసుకునే అలవాటున్న నేను తేనె సీసా నా గదిలోనే పెట్టుకున్నాను. త్వరత్వరగా వేరు అరగదీసి తేనెలో కలుపుకుని మింగేసి వచ్చి తమ్ముడు, బావ ఆడుతున్న రమ్మీ ఆటలో కూర్చు న్నాను.

ఒక పావుగంట బాగానే ఉంది. ఆ తర్వాత ఒకటే తల తిరుగుడు. కడుపులో పేగులు మెలితిరుగుతు న్నంత బాధ. నేనిక ఆడలేను అంటూ అక్కడే ఉన్న పడకకుర్చీలో కూలబడ్డాను. ''వాంతయ్యేలా ఉంది'' అంటూ బాత్రూం కేసి వెళ్ళిపోయాను. 'హమ్మయ్య! కాస్త సర్దుకుంది' అనుకునేలోగా మళ్ళీ వాంతులవ డంతో సాయంత్రానికి నీరసపడిపోయాను. బావ, తమ్ముడు కంగారుగా డాక్టర్‌ని పిల్చుకువస్తానని వెళు తుంటే వద్దని చెప్పి ఆపు చేశాను. అమ్మ, అక్క, శ్రీమతి, మరదలు గుడ్లనీళ్ళు కక్కుతూ నిల్చున్నారు. కోయదొర చెప్పినట్టు వేరు తేనెలో కలుపుకుని తీసు కుంటే మాటా, పలుకు లేకుండా స్పృహ లేనట్లు ఉంటానని అనుకున్నాను కానీ ఇలా అవుతుందనుకో లేదు. ఈ వాంతులు ఆగకపోతే నిజంగానే చచ్చిపోతాననే భయం మొదలైంది. ఏం చేయను? డాక్టర్‌ని పిలిస్తేనే మంచిదేమో? ఇలానేను ఆలోచిస్తుండగానే శ్రీమతి ఏడవడం మొదలెట్టింది.

''ఆయన అలాగే అంటారు. అన్నయ్యా మీరు వెళ్లి డాక్టర్‌ని తీసుకురండి'' అన్న శ్రీమతి మాటలు విని అమ్మ, అక్కయ్య, మర దలు కూడా ఏడవడం మొద లుపెట్టారు. నా పరిస్థితి చూసి అందరి ముఖాల్లో దిగులు కొట్టొచ్చినట్టు కనబ డుతూనే ఉంది. బహుశా ఏడవడం మగవాళ్ళు చిన్నత నంగా భావిస్తారు. అంతమా త్రాన వారికి ఆపేక్షలుండవు అనుకుంటే పొరబడినట్టే. ఏది ఏమైనా నేను చచ్చిపోతే వాళ్లంతా బాధపడతారనీ, వాళ్లకి నేనంటే అమితమైన ప్రేమని నాకు తేటతెల్ల మైంది. నేనీ ఆలోచనల్లో ఉండగానే నాకళ్ళు మూతలు పడ్డాయి. చుట్టూ ఏం జరుగుతుందో తెలియకుండా ఉంది. ఇక లాభం లేదనుకుని బావగారిని దగ్గరకు పిలిచి మిగిలినవారిని బయటకి పంపించేశాను. జరిగిందంతా చెప్పి వేరు తీసి ఆయన చేతికిచ్చాను. ''భలేవాడివోయ్ నువ్వు'' అంటూ ఆయన పెద్దగా నవ్వారు.



ఆ వెంటనే డాక్టర్ని పిలిచారు. ఆయన నాకు నాలుగు చివాట్లు వేసి ఏవో ఇంజెక్షన్లు చేశారు వెంటవెంటనే. ఇంకెప్పుడూ ఇలాంటి అనవసర ప్రయోగాలు చేయకూ డదు అనుకుంటుండగా ''ఒరి పిచ్చికుంకా! ఏం పనిరా ఇది'' అంటూ కళ్లతో నవ్వుతూ వచ్చింది అమ్మ. నోటితో అంత మాట అనకపోయినా శ్రీమతి కళ్ళు కూడా నా వంక అదే భావంతో చూశాయి. బావ అంతా చెప్పేసినట్లున్నారు అనుకుని మౌనంగా తలవంచుకు న్నాను. వీళ్లందరూ నన్నింతగా ప్రేమిస్తూంటే ఇంకేం కావాలి నాకు అనిపించింది ఆ క్షణాన.

**-సాధనాల నాగవర్ధని** (నూజివీడు) ★